Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జులై 22, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు టెట్ ఫలితాల విడుదల



హైదరాబాద్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలవుతాయి. ఉదయం 11 గంటలకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఫలితాలను విడుదల చేస్తారని విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. టెట్ పరీక్ష జూన్ 18 నుంచి 30 వరకూ జరిగింది. పేపర్-1కు 63,261 మంది దరఖాస్తు చేయగా, 47,224 మంది పరీక్ష రాశారు. పేపర్-1లో మేథ్స్, సైన్స్‌కు 66,686 మంది దరఖాస్తు చేయగా, 48,998 మంది పరీక్షకు హాజరయ్యారు. సోషల్ స్టడీస్‌కు 53,706 మంది దరఖాస్తు చేయగా, 41,207 మంది పరీక్ష రాశారు.



# కలెక్టర్లు కదలాల్సిందే!

**జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిందే : సీఎం రేవంత్**

**ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**కలెక్టర్ల కార్యాచరణపై సీఎస్ రోజు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి**

**వర్షాకాలం సమస్యల పరిష్కారానికి రూ.కోటి చొప్పున**

**వర్షాలు, పంటల సాగు, వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీపై సమీక్ష**

హైదరాబాద్: కలెక్టర్లు ఆయా జిల్లాల పరిధిలో ఆకస్మిక తనిఖీలు జరపాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిరోజు ఉదయం ఏడు గంటల నుంచే క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలని చెప్పారు. తద్వారా మిగతా అధికారులు కూడా అప్రమత్తమవుతారని సూచించారు. కలెక్టర్లతో పాటు ఇతర ఐఏఎస్‌లు, అదనపు కలెక్టర్లు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిరోజూ ప్రభుత్వానికి నివేదిక అందించాలని చెప్పారు. సీఎంఓలోని ఒక్కో అధికారికి రెండేసి ఉమ్మడి జిల్లాల బాధ్యతలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా కలెక్టర్ల ఖాతాలో కోటి రూపాయలు చొప్పున అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్‌వ్యాధులపై అప్రమత్తత, రేషన్‌కార్డుల పంపిణీలో పురోగతి తదితర అంశాలపై సోమవారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

**అజాగ్రత్తగా ఉంటే ఉపేక్షించేది లేదు..**

'వర్షాల నేపథ్యంలో జిల్లాల పరిధిలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల నీటిని జాగ్రత్తగా ఒడిసి పట్టుకోవాలి. జూలై, ఆగస్టు నెలల్లో కురిసే వర్షాలతో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణ శాఖ అందించే వర్ష సూచనలపై కనీసం మూడు గంటల ముందే రైతులు, ప్రజలను అప్రమత్తం చేసే వీలుంది. ఈ విషయంలో కలెక్టర్లు బాధ్యత వహించాలి. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పిడుగు పాటు మరణాలను నమోదు చేస్తే భవిష్యత్తులో వారికి ప్రభుత్వ పరంగా సాయం అందించే వీలుంటుంది. వర్షాల సమయంలో జీహెచ్‌ఎంసీ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పని చేయాలి. ఎలాంటి

(మిగతా 2వ పేజీలో)



# తొలిరోజే రచ్చ

**పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు విపక్షం పట్టు**

**అధికార, విపక్ష సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం లోక్‌సభలో**

**వాయిదాల పర్వం వచ్చే వారం ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కేంద్రం**

**సంసిద్ధత ఆపరేషన్ సిందూర్‌తో మేకిన్ ఇండియా ప్రాముఖ్యత**

**ప్రపంచానికి తెలిసివచ్చింది : ప్రధాని మోడీ విపక్షనేత హోదా ఉన్నా..**

**సభలో మాట్లాడనివ్వటం లేదు ప్రభుత్వంపై రాహుల్ ధ్వజం**

న్యూఢిల్లీ:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సో మవారం వాయిదాల పర్వంతో ఆరంభం అయిం ది. ఆపరేషన్ సింధూర ఇతర విషయాలపై తక్షణ చర్చకు ప్రతిపక్షాలు తొలిరోజున పట్టుపట్టాయి. దీనితో లోక్‌సభ పలు మార్లు వాయిదా పడి, నాలుగోసారి ఈ రోజుకు అర్థాంతరంగా ముగిసింది. నె ల రోజుల వర్షాకాల సమావేశాలు సోమవారం ఆ రంభం అయ్యాయి. లోక్‌సభ ఆరంభం కాగానే వి పక్షాలు చర్చకు పట్టుపట్టాయి. అధికార , విపక్ష సభ్యుల మధ్య పరస్పర కేకలు, నిరసనలతో గందరగోళం నెలకొంది. దేశ భద్రత విషయాలపై జాతి కి ప్రభుత్వం నుంచి సభ ద్వారా వివరణ అవసరం అని ప్రతిపక్షాలు తెలిపాయి. వెంటనే ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు అనుమతి కావాలని కోరాయి. నాలుగోసారి సభ కొలువు దీరిన తరువాత సభాధ్యక్ష స్థానంలో ఉన్కన దిలీప్ సైకియా ప్రతిపక్షాలకు సభ సజావుగా సాగేలా చూడాలని పదేపదే విజ్ఞప్తి చేశారు. గోవా అసెంబ్లీ స్థానాల సర్దుబాటు ప్రక్రియ బిల్లు ప్రవేశపెట్టేందుకు సహకరించాలని

(మిగతా 2వ పేజీలో)



## ఉపరాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్ రాజీనామా



## బిసిలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు: రామచందర్‌రావు



## కేరళ మాజీ సీఎం శంకరన్ అచ్యుతానంద కన్నుమూత

# సినీ తారలకు ఈడీ పిలుపు



**బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌లో పాల్గొన్న రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు**

**అందరికీ సమన్లు జారీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్**

హైదరాబాద్: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రెటీలను విచారించేయిదుకు అధికారులు సిద్ధమవుతున్నారు. తేదీల వాయిగా సినీతారలకు విచారణకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)

## రాజకీయ యుద్ధాల్లో.. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు?



**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దుర్వినియోగమవుతోంది**

**కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భార్యకు సమన్ల అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం**

**హైకోర్టు తీర్పును సవాల్ చేసిన కేంద్రాన్ని తప్పుబట్టిన ధర్మాసనం**

**ఈడీ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు**



## 22 నిమిషాల్లోనే పాక్ ఉగ్రస్థావరాలను భూ స్థాపితం చేశాం: ప్రధాని మోడీ

22 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్రస్థావరాలను మట్టుబెట్టామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాలం సమావేశాలు ప్రారంభం సందర్భంగా.. పార్లమెంటు ప్రాంగణంలో ప్రధాని మాట్లాడారు. తొలిసారి ఆపరేషన్ సిందూర్ గురించి పలు విషయాలను పంచుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా.. పాకిస్థాన్ ఉగ్రస్థావరాలను మన ఆర్మీ భూ స్థాపితం చేసిందని చెప్పారు. మేడిన్ ఇండియా ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని.. ఆ ఆయుధాలు

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ టుడే

మంగళవారం,
జూలై 22, 2025

# కలెక్టర్లు కదలాల్సిందే!

విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేలా జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా అధ్వర్యంలోని 150 టీమ్‌లు వెంటనే రంగంలోకి దిగాలి. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..' అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.



**అంటు వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం**

'వర్షాకాలంలో డెంగీతో పాటు సీజనల్ జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ జాగ్రత్తలు తీసుకోవాలి. గిరిజన ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాలు, మారుమూల ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలి.

**యూరియా పక్కదారి పడుతోంది..**

కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైంది. త్వరలోనే నాగార్జునసాగర్ నీటిని కూడా విడుదల చేస్తాం. గోదావరి పరిధిలో వర్షాలు తక్కువగా ఉన్నందున కొంత ఆలస్యమవుతుంది. సబ్సిడీతో కూడిన యూరియా పూర్తిగా రైతులకు మాత్రమే చెందాలి. కానీ 20 నుంచి 25 శాతం యూరియా పక్కదారి పడుతున్నట్లు తెలిసింది. యూరియాను డీజిల్‌లో పొగను తగ్గించడానికి వాడుతున్నట్లు తెలిసింది. ఇతర వ్యాపార అవసరాలకు కూడా యూరియాను మళ్లిస్తున్నట్లు ఇటీవల కేంద్రమంత్రి హెచ్చరించారు. దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈ సీజన్‌లో ఆగస్టు వరకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూరియా నిల్వ వివరాలను డీలర్లు, షాపుల వద్ద బోర్డుపై ప్రదర్శించాలి. అధికారులు బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలి. నిల్వల వివరాలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలి. అన్నిచోట్ల డీలర్ల వద్ద, షాపుల వద్ద ఇద్దరు అధికారులు, ఇద్దరు పోలీసులను అందుబాటులో ఉంచాలి. ఎరువులకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలి..' అని సీఎం ఆదేశించారు.

**కార్డుల పంపిణీలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలి**

'కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. రాష్ట్రంలో దాదాపు 7 లక్షల కొత్త కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో దాదాపు 31 లక్షల కుటుంబ సభ్యులు లబ్ధి పొందుతారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. ప్రస్తుతం రాష్ట్రంలో 96.95 లక్షల కార్డులతో 3.10 కోట్ల మంది సన్న బియ్యం తీసుకుంటున్నారు. పేదలకు సన్న బియ్యం అందించే ఈ రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలి. ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఈ కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి. డిజిటల్ కార్డులు రావడానికి ఆలస్యం అవుతుంది కాబట్టి ప్రింటెండ్ కార్డుల ద్వారా ప్రతి మండలంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కూడా పాల్గొనాలి. జిల్లాలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒకచోట జిల్లా ఇన్‌చార్జి మంత్రి పాల్గొనాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, సీఎస్ కె.రామకృష్ణారావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కొత్తగూడెం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# తొలిరోజే రచ్చ



కోరారు. అయితే ప్రతిపక్షాలు పట్టించుకోలేదు. ఉగ్రవాద దాడి తదనంతర ఆపరేషన్ సింధూర్ పరిణామాలలోని నిజానిజాలు వెలుగులోకి రావల్సి ఉందని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. దీనితో సభ వాయిదా పడింది. స్పీకర్ అనుమతించే అన్ని విషయాలపై సమగ్ర చర్చ ఉంటుందని, ప్రతిపక్షాలు సహకరించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తె లిపారు. ఏ విషయంపై అయినా ప్రభుత్వం సుదీర్ఘ చర్చలకు సిద్ధంగా ఉందని ప్రతిపక్షాలకు హామీ ఇచ్చారు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయని, ముందు సభ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ కూడా ఇదే విధమైన ప్రకటన వెలువరించారు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో అంగీకారం కుదిరే అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని మేరకే సభ కార్యక్రమాలు నిర్ణీత రీతిలో సజావుగా సాగుతాయని వివరించారు. అయితే ఈ దశలో సభ్యులు చాలా మంది తమ స్థానాల నుంచి వెల్‌లోకి వెళ్లారు. వారంతా తమ స్థానాలకు వెళ్లాలని సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబిక పాల్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అంతా కూడా పార్లమెంట్ సెషన్‌ను గమనిస్తున్నారని, ప్రజా ప్రతినిధుల పనితీరు ఏ విధంగా ఉందనేది గుర్తించారని చెప్పారు. ప్రభుత్వం అన్ని విషయాలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉందనేది , ప్రతిపక్షాలు సభ సాగకుండా చేయాలనే రీతిన వ్యవహరిస్తున్నది అందరికీ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ తమ వారిని వెనకకు రప్పించాల్సి ఉందని తెలిపారు.

**గోల చేయాలనుకంపటే బయలకు వెళ్లండి : స్పీకర్**

సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రారంభం అయ్యాయి. సంతాప ప్రస్తావనల తరువాత ప్రతిపక్షాలు వెంటనే ఆపరేషన్ సింధూర్ అంశాన్ని ప్రస్తావించాయి, చర్చకు పట్టుపట్టాయి. అయితే అన్ని అంశాలపై చర్చ ఉంటుందని స్పీకర్ చెప్పారు. క్వశ్చన్ అవర్ కానివ్వండని కోరారు. సభా నియమ నిబంధనల మేరకు చర్చ ఉంటుందన్నారు. క్వశ్చన్ అవర్‌లో ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, ప్రభుత్వ విభాగాల చర్యలపై ప్రశ్నలకు వీలుంటుంది. ఇది ప్రజలకు అవసరం అని స్పీకర్ తెలిపారు. సభ్యులు ముందు నోటీసు వెలువరించాల్సి ఉంటుంది. దీనిని బట్టి సభ్యులు ఎంతసేపైనా ఏ విషయంపై ఉన్నా చర్చకు అవకాశం ఉంటుందన్నారు. గౌరవ సభ్యులు ఇది క్వశ్చన్ అవర్ అని గుర్తుంచుకుంటే ఈ విధంగా వ్యవహరించడం జరగదన్నారు. కావాలనే రాద్ధాంతానికి దిగి, సభలో కేకలు అరుపులు నినాదాలకు దిగితే ప్రయోజనం లేదన్నారు. నినాదాలకు దిగాలనుకుంటే సభ వెలుపలికి వెళ్లి చేసుకోవచ్చునని హెచ్చరించారు. ప్రతిపక్షాలకు ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కావాలనుకుంటే , ముందు క్వశ్చన్ అవర్ సాగాల్సిందే . దీని తరువాత తాను చర్చకు అనుమతిని ఇస్తానని స్పీకర్ చెప్పారు. ప్రభుత్వం అన్ని విషయాలపై సమాధానాలకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు కూడా చర్చకు సిద్ధం కావాల్సి ఉందన్నారు.

# రాజకీయ యుద్ధాల్లో.. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు?

**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దుర్వినియోగమవుతోంది**

**కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భార్యకు సమన్ల అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం**

**హైకోర్టు తీర్పును సవాల్‌చేసిన కేంద్రాన్ని తప్పుబట్టిన ధర్మాసనం**

**ఈడీ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు**

బెంగళూరు: కర్ణాటకలో మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ(ముడా) భూకేటాయింపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ని దురుద్దేశపూర్వకంగా రంగంలోకి దించారని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థి పార్టీలపై కక్ష సాధింపు కోసం ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారని ఈడీ తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజుకు సుప్రీంకోర్టు సూటి ప్రశ్నవేసింది. ముడా భూకేటాయింపుల కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతికి వ్యతిరేకంగా ఈడీ గతంలో జారీచేసిన సమన్లు కొట్టేస్తూ కర్ణాటక హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ ఈడీ దాఖలుచేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. ఈ సందర్భంగానే సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. "ఈ విషయంలో మేం నోరువిప్పితే బాగోదు. అచ్చం ఇలాగే మహారాష్ట్రలో జరిగిన ఉదంతం మొత్తం మాకు తెలుసు. రాజకీయ యుద్ధాల్లో ఈడీని ఎందుకు ఉపయోగిస్తున్నారు?. ఇలాంటి విపరీత పోకడ వైరస్‌ను దేశవ్యాప్తంగా వ్యాప్తిచేయకండి. ఈడీని ఉసిగొల్పే వికృత క్రీడను దేశమంతటా అమలుచేయకండి. ఎన్నికల వేదికులపై మాత్రమే రాజకీయ యుద్ధాలు చేసుకోండి. ఈ యుద్ధాల్లోకి ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారు? మీరు ఇదే ధోరణి కొనసాగిస్తే మేం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కేసుల విషయంలో ఈడీ అధికారులు అన్ని పరిధులు దాటి ప్రవర్తిస్తున్నారు" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది.

**స్వాగతించిన కాంగ్రెస్.. విమర్శించిన బీజేపీ**

ఈడీ వైఖరిని ఎండగడుతూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈడీ%-%బీజేపీ సమష్టిగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సుప్రీంకోర్టు బట్టబయలుచేసిందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సూర్జేవాలా అన్నారు. కోర్టు తీర్పు కేంద్రప్రభుత్వానికి చెంపదెబ్బలా తగిలిందని సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఈడీని రాజకీయ లబ్ధి కోసం దుర్వినియోగం చేస్తున్న ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలకు ఈ తీర్పు మేలుకొలుపు అని ఆయన అన్నారు. ముడా కేసులో తమ పోరాటం ఆగదని బీజేపీ స్పష్టంచేసింది. " భూమికి బదులు ప్లాట్ల కేటాయింపుల్లో అక్రమాలు జరగకపోతే వాటిని సీఎం కుటుంబం ఎందుకు మళ్లీ వెనక్కి ఇచ్చేసింది?. వాటిని వాళ్ల వద్దే ఉంచుకోవచ్చుగదా. ఈ అంశంలో మా పోరాటం కొనసాగుతుంది"అని కర్ణాటక అసెంబ్లీలో విపక్షనేత, బీజేపీ నాయకుడు ఆర్.అశోక్ సోమవారం బెంగళూరులో అన్నారు.



**ఏమిటీ ముడా కేసు?**

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ బోర్డ్‌గా 1904లో ఏర్పాటై తదనంతరకాలంలో మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)గా అవతరించిన సంస్థ ఇప్పుడు భూకేటాయింపుల వివాదంలో కేంద్రబిందువుగా నిలిచింది. కెసెరె గ్రామంలో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. ఈ గ్రామంలో దేవనార్ 3ఫేజ్ లేఅవుట్ కోసం ముడా ఈ భూమిని సేకరించింది. నష్టపరిహారంగా 2021లో మైసూర్‌లోని విజయనగర మూడో, నాలుగో ఫేజ్ లేఅవుట్లలో 38,284 చదరపు అడుగుల విస్తీర్ణంలో 14 ప్లాట్లను కేటాయించింది. అయితే పార్వతి నుంచి తీసుకున్న భూముల కంటే కేటాయించిన ప్లాట్ల విలువ రూ.45 కోట్లు ఎక్కువ అని ఆర్టీఐ కార్యకర్త అబ్రహాం లోకాయుక్త పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేటాయింపుల అంశం వార్తల్లోకెక్కింది. కెసెరె భూమిని పార్వతికి ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి 2010 అక్టోబర్‌లో బహుమతిగా ఇచ్చాడు. ప్రభుత్వం సేకరించాక 2014 జూన్‌లో నష్టపరిహారం కోసం పార్వతి దరఖాస్తు చేసుకున్నారు. ప్లాట్ల కేటాయింపుపై సిద్ధూ గతంలోనే స్పష్టతనిచ్చారు. "2014లో నేను సీఎంగా ఉన్నపుడు పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటే సీఎంగా ఉన్నంతకాలం ఆ పరిహారం ఇవ్వడం కష్టమని అధికారులు చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్నపుడు 2021లో మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఈ ప్లాట్లను కేటాయించారు" అని సిద్ధూ అన్నారు. అయితే గతంలో ముడా 50: 50 పేరిట ఒక పథకాన్ని అమలుచేసింది. నిరుపయోగ భూమి తీసుకుంటే వేరే చోట 'అభివృద్ధి చేసిన' స్థలాన్ని కేటాయిస్తారు. ప్రతీ కేటాయింపు ముడా బోర్డు దృష్టికి తేవాలి. అయితే కొందరు ముడా అధికారులతో చేతులు కలిపి, బోర్డు దృష్టికి రాకుండా, పథకంలోని లోపాలను వాడుకుని సిద్ధరామయ్య కుటుంబం ఎక్కువ ప్లాట్లను రాయించుకుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. లోపాలున్న పథకాన్ని 2023 అక్టోబర్‌లో రద్దుచేశారు. అయితే తన భూమికి ఎక్కువ విలువ ఉంటుందని రూ.62 కోట్ల నష్టపరిహారం కావాలని సిద్ధరామయ్య ఈఏడాది జూలై నాలుగున డిమాండ్ చేయడం విశేషం. అయితే అసలు ఈ భూమి పార్వతి సోదరుడు మల్లికార్జున స్వామిది కాదని, అక్రమంగా ఫోర్జరీ పత్రాలు సృష్టించి 2004లో తన పేరిట రాయించుకున్నాడని ఆరోపణలున్నాయి.

## సినీ తారలకు ఈడీ పిలుపు

రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచులక్ష్మిలకు వేర్వేరుగా సోమవారం సమన్లు జారీ చేసింది. బుధవారం రానా దగ్గుబాటి, ఈ నెల 30న ప్రకాశ్‌రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మిలను విచారణకు హాజరుకావాలని సమన్లలో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేయడంలో వారి పాత్ర..ఇందుకు సంబంధించి ఆయా సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు..తీసుకున్న పారితోషుకాల వివరాలు, అందుకు సంబంధించి బ్యాంకు లావాదేవీలు, ఇతర డాక్యుమెంట్లను తీసుకుని హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ ఆఫీసులో హాజరుకావాలని సూచించారు. సైబరాబాద్, సూర్యాపేట, పంజగుట్ట, మియాపూర్, విశాఖపట్నంలో లోన్ యాప్‌లపై నమోదైన వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) రిజిస్టర్ చేసిన విషయం తెలిసిందే. లోన్ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 29 మందిని ఈసీఐఆర్‌లో చేర్చింది.

## బిసిలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు: రామచందర్‌రావు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి బిల్లు తెచ్చారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. అసాధ్యమైన పనిని కేంద్రం పైకి నెట్టేస్తున్నారని విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మండిపడ్డారు. బిజెపి, కేంద్రం ప్రభుత్వంపై నిందలు వేస్తే ఊరుకోము అని హెచ్చరించారు. న్యాయపరమైన సలహాదారులు లేరా తమకు? అని నిలదీశారు. ముస్లింకు 10 శాతం రిజర్వేషన్ తీసేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, 42 శాతం బిసి రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్ లోకి తీసుకురాలేము అని పేర్కొన్నారు. తొమ్మిదో షెడ్యూల్ లోకి తీసుకురావడానికి సుప్రీం కోర్టు అనుమతించదని చెప్పారు. తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ లో ఎందుకు చెప్పలేదు? అని రామచందర్ రావు ప్రశ్నించారు.

## కేరళ మాజీ సీఎం వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానంద కన్నుమూత

తిరువనంతపురం: ప్రముఖ కమ్యూనిస్టు నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానంద కన్నుమూశారు. ఈ రోజు (సోమవారం, జూలై 21, 2025) త్రివేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. 101 ఏళ్ల వయసు కల్గిన అచ్యుతానంద వృద్ధాప్య భారంతో అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరారు. ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఇక ఆయన 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1923లో జన్మించిన అచ్యుతానందన్ సీపీఐఎం స్థాపక సభ్యుల్లో ఒకరు. విపక్ష నాయకుడిగా 15 సంవత్సరాలు పనిచేశారు. ఇది కేరళ అసెంబ్లీ చరిత్రలో అత్యధిక కాలం. ఓ వైపు క్రియా శీలక రాజకీయాల్లో కొనసాగుతూ.. మరో వైపు పలు ఉద్యమాలు చేశారు. పున్నప్ర-వయలార్ ఉద్యమం, మునార్ భూసేకరణ, లాటరీ మాఫియాపై పోరాటం, ఫిల్మ్ పైరసీపై ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఉచితంగా సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేశారు. ఆయన చేసిన ఉద్యమాల కారణంగా 5 ఏళ్ల పాటు జైలు జీవితం, 4.5 సంవత్సరాల పాటు రహస్య జీవితాన్ని గడిపారు 1940లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు.1964లో సీపీఐ నుంచి బయటకు వచ్చారు. సీపీఎం స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1985లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులై, 2009లో పార్టీ అంతర్గత విభేదాల కారణంగా తొలగించబడ్డారు. 2016 తర్వాత ఆరోగ్య సమస్యల కారణంగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అచ్యుతానందన్ మరణంతో కేరళ రాజకీయ రంగం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. ఆయన ధైర్యం, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమ ప్రజల మనసుల్లో చిర స్థాయిగా నిలిచిపోతాయని రాజకీయ ప్రముఖులు కేరళ రాష్ట్రానికి అచ్యుతానందన్ చేసిన సేవల్ని కొనియాడుతున్నారు.

## అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారం

హైదరాబాద్ : దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి కవి, కాలమిస్టు అన్నవరం దేవేందర్ పేరును ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన దేవేందర్ తెలంగాణ పదాలతో ఆకట్టుకునే రీతిలో రచనలు చేస్తారన్న గుర్తింపు ఉంది. పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగం చేస్తూనే రచనావ్యాసంగాన్ని కొనసాగించారు. తెలంగాణ సాహిత్యానికి ఆయన చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిష్టాత్మక దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి ఎంపిక చేసింది. ఆయన్ను రూ.1,01,116 నగదు పురస్కారం, శాలువ, జ్ఞాపికతో సత్కరించనుంది. మంగళవారం రవీంద్రభారతిలో జరిగే కృష్ణమాచార్య జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని దేవేందర్‌కు అందచేస్తారు. తెలంగాణ యాస..పల్లెభాషలో దేవేందర్ రచనలు ఉంటా యి. ఆయన కవిత సంపుటాలకు తెలంగాణ పదాలతోనే పేర్లు ఉంటాయి. కేదారమ్మ%-%దశరథం దంపతులకు అక్టోబర్ 17, 1962లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో అన్నవరం దేవేందర్ జన్మించారు. ఎంఏ సామాజిక శాస్త్రం చదివిన ఆయన.. జిల్లా పరిషత్‌లో పంచాయతీరాజ్‌శాఖ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ 2020లో ఉద్యోగ విరమణ పొందారు. 'తెలంగాణ యాస, భాషలో కవిత్వం రాస్తున్న నన్ను ప్రభుత్వం గుర్తించి దాశరథి అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉంది'అని దేవేందర్ చెప్పారు. 1988లో శ్రీశ్రీ, శివసాగర్, సినారె, ఎన్.గోపి, నందిని సిధారెడ్డిల రచనలు చదివే క్రమంలో ఆయనకు సాహిత్యంపై మక్కువ ఏర్పడింది. ఇప్పటి వరకు 16 పుస్తకాలు వెలువరించారు. ఇందులో 12 కవిత్వాలు, 2 ఆంగ్ల అనువాద కవిత్వం, 2 వ్యాసాల సంపుటిలు ఉన్నాయి. 2001లో 'తొవ్వ'తో తన మొదటి కవితా సంపుటిని వెలువరించారు. 2003లో 'నడక'ద్వితీయ పుస్తకంగా అచ్చయ్యింది. 2005లో మంకమ్మతోట లేబర్ అడ్డా పుస్తకాన్ని ఆవిష్కరించారు. దీనిని డిగ్రీలో పాఠ్యాంశంగా చేర్చారు. 'బుడ్డపర్కలు'నానీలు 2006లో, బొడ్డు మల్లెచెట్టు 2008లో, పొద్దుపొడుపు కవితా సంకలాన్ని 2011లో ఆవిష్కరించారు. 2014లో పొక్కిలి వాకిళ్ల పులకరింత, 2016లో 'బువ్వ కుండ'దీర్ఘ కవితా సంపుటి, 2016లో ఇంటి దీపం, 2018లో వరిగొలుసులు, 2021లో గవాయి, 2022లో జీవన తాత్పర్యం పుస్తకాలను ఆవిష్కరించారు. 2022లో 'మరో కోణం'వ్యాస సంపుటిని, 'ఊరి దస్తూరి'వ్యాస సంపుటి, 2023లో సంచారయాత్ర వ్యాసాల సంకలనం, 2024లో అంతరంగం (వర్తమాన జీవిత చిత్రణ)ను పుస్తకాలను వెలువరించారు. 'పొక్కిలి వాకిళ్ల పులకరింత'కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారం లభించింది.'ఊరి దస్తూరి'పుస్తకానికి తెలంగాణ సారస్వత పరిషత్ సాహిత్య పురస్కారం ప్రకటించారు. ఇంకా ఎన్నో పురస్కారాలు ఆయన్ను వరించాయి.

## 22 నిమిషాల్లోనే పాక్ ఉగ్రస్థావరాలను భూ స్థాపితం చేశాం: ప్రధాని మోడీ

వాటి సత్తా నిరూపించుకున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్?తో మన సత్తా ప్రపంచానికి తెలిసిందని.. భారత సైనిక బలాన్ని ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయని తెలిపారు. మావోయిస్టు ముక్త్ భారత్?లో ముందడుగు వేశామని, దేశంలో మావోయిజం దాదాపుగా అంతమైందని ప్రదాని చెప్పారు. అనేక ప్రాంతాలను మావోయిస్టుల నీడ నుంచి బయటకు తీసుకొచ్చామని.. వందలాది జిల్లాలు నక్సల్ ఫ్రీ జోన్లుగా మారిపోయాయని ఆయన తెలిపారు. రెడ్ కారిడార్లు గ్రీన్ జోన్లుగా మారుతున్నాని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా పడుతున్నాయని.. వర్షాల వల్ల రైతులకు ఎంతో లాభదాయకమని మోడీ అన్నారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానన్నారు. ఇక, యాక్సియం-4 మిషన్‌పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. అంతరిక్షంలో భారత్ కొత్త చరిత్ర సృష్టించిందని ప్రధాని మోడీ అన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే వాహనంపై దాడికి యత్నం



**ఓయ్ పిఎస్‌లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఫిర్యాదు**

**దర్యాప్తు చేస్తున్నాం, నిందితుల్ని పట్టుకుంటాం**

**డీసీపీ బాలస్వామి**

సికింద్రాబాద్, జూలై 20 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడికి యత్నించారు. మానికేశ్వర్ నగర్ లో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి వస్తున్న క్రమంలో తార్నాక ఆర్టీసీ ఆస్పత్రి దాటగానే ద్విచక్ర వాహనాలపై వచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి యత్నించినట్లు ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. ఒక్కసారిగా వాహనాలకు అడ్డుగా వచ్చి ఆపమని దాడికి యత్నించారని, అడ్డుకోబోయిన గన్ మెన్ ల చేతిలో ఉన్న ఆయుధాలను లాక్కోవడానికి ప్రయత్నించారని ఆయన చెప్పారు. వెంటనే 100 నంబర్ కు డయల్ చేసినకలవకపోవడంతో, సమీపంలో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో చేరుకొని పిర్యాదు చేశాన్నారు.

**ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం...**

ఆదివారం రాత్రి పది గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ తన కాన్వాయ్ లో మాణికేశ్వరినగర్ లోని పలహార బండి ఊరేగింపు కార్యక్రమానికి సికింద్రాబాద్ నుండి వస్తున్నారు. ఆర్టీసీ ఆసుపత్రి దాటగానే ఆరు బైకులు మీద వెళ్తున్న వ్యక్తులు ఎమ్మెల్యే కాన్వాయ్‌కి సైడ్ ఇవ్వకపోవడంతో డ్రైవర్ హరన్ కొట్టాడు..దీంతో ద్విచక్ర వాహనాలమీద వెళు‌తున్న 16 మంది గుర్తు తెలియని వ్యక్తులు సడెన్ గా వాహనాలు ఆపి దురుసుగా ప్రవర్తిస్తూ వాగ్వాదానికి దిగారు. గన్ మెన్ ల నుండి గన్ లు లాక్కోవడానికి యత్నించారనేది అవాస్తవం. గన్ మెన్ లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నాం. అలాంటిదేమీ జరగలేదు. అడిక్మెట్ వైపు వెళ్లినట్లు సమాచారం..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామనీ, పట్టుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.





## వ్యవస్థను బ్రష్టుపట్టించిన మీకు మాట్లాడే అర్హతలేదు: బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 21(వాయిస్ టుడే) : వ్యవస్థను బ్రష్టుపట్టించిన మీకు మాట్లాడే అర్హ్హతలేదని,స్థాయిని మరచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మైనంపల్లి హన్మంత్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు హర్షించరని,మీ నాయకుని మెప్పుకోసం అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సి శంబిపూర్ రాజు లకు హితవుపలికారు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు పై ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం డి.పి. పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విమర్శించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఉద్యమ కారులను మరిచి కుటుంబ సభ్యులకు పదవులు ఇప్పించుకున్న ఘనత శంబిపూర్ రాజుది కాగా,హ్యాట్రిక్ ఎమ్మెల్య అని చెప్పుకునే మీరు సార్వత్రిక ఎన్నికల సమయంలో విచక్షణ కోల్పోయి మా నాయకుడు శ్రీశైలం గౌడ్ పై దాడిచేసిన ఘనత మీదంటూ ఎమ్మెల్యే వివేకానందను విమర్శించాడు,ఫోన్ ట్యాపింగ్ తో వ్యవస్థను బ్రష్టుపట్టించిన మీకు మా నాయకులపై మాట్లాడే అర్హత లేదన్నాడు,పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ లో ఏం అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు,మీకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావుని ఆయనను విమర్శించడం తగదన్నారు,ఏ పార్టీ లో ఉన్న ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావు అన్నాడు,అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి మీకు లేదన్నాడు,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు,ఈ కార్యక్రమంలో సాధుయాదవ్,కుమార్ యాదవ్,అక్బర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ - పద్మిని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన 'కాట' దంపతులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర & సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పెళ్లిరోజు సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా వారి నివాసానికి వెళ్లి, పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## బోనమెత్తిన పటాన్చెరు..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఫలహారం బండి ఊరేగింపు.. గల్లి గల్లి లో బోనాల పండుగ వాతావరణం.. భారీ సంఖ్యలో కళారూపాలు.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. బోనం సమర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కుటుంబ సభ్యులు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.

## ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జులై 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 125 గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్,128 చింతల్ డివిజన్ చింతల్ పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంగరంగా వైభవంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు, పోతరాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఆషాడ మాస బోనాల పండుగ మరుసటి రోజు ఫలహారం బండి పై అమ్మవారిని ఊరేగిస్తూ ప్రజలందరికీ దీపారాధనలతో భక్తిని చాటుకుంటారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాస బోనాల సందర్భంగా ఫలహారం బండి ఊరేగించడం అనవయతీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, చంద్రకాంత్, మహేష్, రాకేష్,రాజు,శివ, పార్వతి, సంతోష్,సుఖ్ దేవ్, రఘు యాదవ్, రాధాకృష్ణ రెడ్డి, బాల్ రెడ్డి, తిరుపతి నాయుడు,కిషోర్, బసంత్ రెడ్డి,సతీష్, మూర్తి, పవన్, పరుచూరి శ్రీనివాస్, పూర్ణచంద్రరావు, శ్రీనివాస్ రెడ్డి,మురళి, బాలకృష్ణారెడ్డి, గుండు శ్రీను,పులి బలరాం,కృష్ణ యాదవ్, రామకృష్ణ, గంగన్న,శ్రీనివాస్, కుమార్, నరసింహ బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఘనంగా పూజా కార్యక్రమాలు

## సింగంశెట్టి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు

హైదరాబాద్, జులై 21(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా మంగళవారం ఆషాడ మాసం బోనాల పండుగ ను పురస్కరించుకుని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చంపాపేట్ లో గత 35 సంవత్సరాల నుంచి అమ్మవారి ఫలహార బండి కార్యక్రమం సింగంశెట్టి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి పలహార బండి కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి బంగారు పంటలు బాగా పండి ప్రజలు, రైతులు సుఖశాంతులతో ఆయు ఆరోగ్యాలతో జీవించాలని, కోరారు. ఈ ఈ కార్యక్రమంలో యాదగిరి కేకే మరియు పోతరాజులు ఈ కార్యక్రమములో నిర్వహిస్తున్నటువంటి ఆనంద్ కుమార్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## నాచారంలో కొన్నే ఇంద్రమ్మ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

నాచారం జూలై 21 (వాయిస్ టుడే):ఆషాడ బోనాలు నాచారంలో అంగరంగ వైభవంగా జరిగాయి. నాచారం కొన్నే ఇంద్రమ్మ గురువు చిలకలగూడ పద్మమ్మ ఆధ్వర్యంలో శివశక్తులతో ఒగ్గుజెగ్గులతో డిల్లెం బల్లెం డప్పులతో భారీగా బోనాలు ఎత్తుకొని నాచారం విలేజ్ నుండి మహంకాళి దేవాలయం వరకు అంగరంగ వైభవంగా బోనాల జాతర కొనసాగింది.

అంతకంటే ముందు ఉదయం తెల్లవారుజాము నుండి కొన్నే ఇందిరమ్మ ఇలవేల్పైన రేణుక ఎల్లమ్మ, సమ్మక్క సారక్క తల్లికి ఉపవాసంతో నైవేద్యం, బోనం కుండలను పూజించి అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించి బోనం కుండలను వేప కొమ్మలు పసుపు కుంకుమ తో బోనాలను ముస్తాబు చేసి, అమ్మవారికి సమర్పించారు.

సాయంత్రం భారీ ఎత్తున బోనాలతో కొన్నే ఇందిరమ్మ శిష్యులతో నాచారం విలేజ్ నుండి మహంకాలమ్మ దేవాలయం వరకు భారీగా బోనాలతో డప్పు చప్పులతో బోనాలు తీశారు. బోనం ఎత్తుకున్న ఇందిరమ్మకు భక్తులు అడుగడుగునా కాళ్ళు మొక్కుతూ భక్తులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ బోనాల ఉత్సవాల్లో కొన్నే వెంకన్న, రాజ్ కుమార్, మహేష్, శ్రీధర్, రేణుక, సంగీత, సబిత, అఖిల్, పకృత, వెంకటమ్మ, సతీష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.ద



## జగద్గిరిగుట్ట సంజయ్ పూరి కాలనీ నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ బోనాల పండగ ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ :21 జులై(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజవర్గం జగద్గిరిగుట్ట సంజయ్ పూరి కాలనీ నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు పండుగ పోచమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. డబ్బు సప్పుల తో ఆటపాటలతో పోతరాజు ల విన్యాసాలతో కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని పూజలు నిర్వహించి బోనలను భక్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## గోవాలో డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ ప్రధానోత్సవం

### హాజరుకానున్న గోవా గవర్నర్, సీఎంలు

బషీర్ బాగ్ : జులై 21 ( వాయిస్ టుడే): వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ అందజేయడం అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ డైరెక్టర్ హారిక, ఇంటర్నేషనల్ చీఫ్ దిలీప్ లతో కలిసి ముఖ్య అతిథి గా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ 2025 సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం డైరెక్టర్ హారిక, ఇంటర్నేషనల్ చీఫ్ దిలీప్ లు మాట్లాడుతూ... డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం ఈనెల 26న గోవా లోని గ్రాండెర్ డి సంచి లో జరగనుందని, కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, సీఎం ప్రమోద్ సావాంత్, తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. ప్రతి ఏటా పలు రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి, అలాగే సామాజిక సేవ అందిస్తున్న వారికి డాక్టరేట్ పేరుతో వారిని సత్కరిస్తున్నట్లు హారిక, దిలీప్ లు వెల్లడించారు. రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అందరి భాగస్వామ్యంతో దిగ్విజయంగా ముందుకు వెల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాకేష్ జైన్, జయ కృష్ణ, కిరణ్, నరేష్, జితేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెలు ఊరేగింపులో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

కుత్బుల్లాపూర్ జులై 21(వాయిస్ టుడే): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక అయినటువంటి బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృహకల్ప జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెలు ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ . ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, మేకల మధుసూదన్, యువ నాయకులు, యువకులు, కాలనీవాసులు, మహిళా మూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## పటాన్‌చెరు బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెలంగాణ రాష్ట్ర పట్టు పండుగ అయిన బోనాల సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని వివిధ దేవాలయాలు మరియు కాలనీల్లో నిర్వహించిన బోనం సమర్పణ, ఘట్టాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పండుగ భక్తుల నమ్మకాన్ని ప్రతిబింబించే పర్వదినమని పేర్కొన్న ఆయన, ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంటిలో శాంతి, సంపద, సుఖసంతోషాలు నిండిపోవాలని, అమ్మవారి కృపతో ప్రజలంతా ఆరోగ్యంగా, విజయవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, GMR యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమం మరియు సాయి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో కూడా ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మవారికి తమ భక్తిని అర్పించారు. పట్టణంలోని సమైక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ తరహా కార్యక్రమాలను యువత ప్రోత్సహించడం అభినందనీయమని ప్రిథ్వీరాజ్ ప్రశంసించారు.



## బోనాల పండుగను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్న సునీల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఏర్పాటుచేసిన ఆషాడ మాసం బోనాల పండుగ పురస్కరించుకొని పోచమ్మ తల్లి మరియు దుర్గమ్మ వివిధ దేవాలయాలను దర్శించుకున్న సాయి త్రిశూల్ సేవా సమితి నాయకులు సునీల్ రెడ్డి మరియు వారి మిత్రబృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ సునీల్ రెడ్డి మిత్ర బృందం మరియు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### ఆగష్టు 30,31 రెండు రోజులు వాషింగ్టన్‌లో

## గ్లోబల్ మున్నూరు కాపు మహాసభలు



హైదరాబాద్, జులై 21(వాయిస్ టుడే): గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో లాస్ ఏంజిల్స్‌లో జీఎంఏ జాతీయ అధ్యక్షుడు వెంకట్ పెద్ది మరియు కన్వీనర్ రజనీకాంత్ సంగాని నిర్వహించిన మహాసభా సమావేశం ఆగస్టు 30, 31న వాషింగ్టన్ డీసీలో జరుగుతుందని తెలిపారు తెలిపారు. ఈ నేపథ్యంలో లాస్ ఏంజిల్స్ ఆర్టీసియా మేయర్ అలీ తాజ్, లాస్ ఏంజిల్స్ సెరిటోస్ పార్క్స్, రిక్రియేషన్ కమిషనర్ అశోక్ పట్నాయక్ మరియు కేవల్ కందా జీఓపీఓ భారతీయ సంతతికి చెందిన గ్లోబల్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు, తదితర వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈమేరకు మరియు ఆగస్టు 30-31 తేదీలలో వాషింగ్టన్ డీసీలో జరిగే జీఎంఏ మహాసభకు హాజరు కావడానికి వారు ఆసక్తి చూపించడం హర్షణీయం అన్నారు.

## పటాన్చెరులో ఆషాడమాసం బోనాల సంబురాలు



పటాన్చెరు: పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయం నుండి భారీ ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కళాకారులు, పోతురాజులు, శివ సత్తుల పూనకాలతో ప్రజలందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కొద్దిసేపు నృత్యం చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా పటాన్చెరువు పట్టణంలోని వివిధ కాలనీలో గల అమ్మవారి దేవాలయాలను ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకున్నారు. బోనం సమర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కుటుంబ సభ్యులు. బోనాల పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఏడుగుల్ల పోచమ్మ దేవాలయంలో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## బొల్లారం మున్సిపాలిటీలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని భక్తులలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కాట సుధా గారు మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. మన భక్తి, మన ఏకత్వం ఈ పండుగ ద్వారా ప్రతిఫలిస్తోంది. తల్లి ఆశీస్సులతో అందరికీ శాంతి, సంతోషం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

# ఎంపీ వద్దిరాజు "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్- 2024" పై ప్రసంగం

ఓడరేవులు, జల మార్గాలు,నౌకానిర్మాణం శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ - 2024"దేశానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తూ తమ పార్టీ మద్దతు తెలుపుతున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున సోమవారం ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ -2024"పై ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. మా తెలంగాణ తీరరహిత రాష్ట్రమైనా కూడా వాణిజ్యం లో మాత్రం బాగా ముందున్నదన్నారు. ఐటీ, ఫార్మా, టెక్స్ టైల్స్ తదితర రంగాలలో ఎన్నో దేశాలకు తెలంగాణ ఎగుమతులు చేస్తోందని తెలిపారు.అటువంటిది, ఈ బిల్లులో ఉన్న సవరణలు తెలంగాణకూ, దేశానికీ ఎంతో ఉపయోగపడతాయని భావిస్తున్నామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.



ఈ బిల్లులోని ముఖ్యాంశాలు క్లాజ్ 2 ప్రకారం "బిల్ ఆఫ్ లేడింగ్"లో పేరుండే వ్యక్తికి అన్ని హక్కులు, బాధ్యతలు వస్తాయని, వాణిజ్యం సూటిగా, నేరుగా జరుగనున్నదని పేర్కొన్నారు. క్లాజ్ 4 ద్వారా నిజమైన డాక్యుమెంట్స్ ఉన్నవారికి న్యాయపరంగా రక్షణ లభిస్తుందని,మోసాలను అడ్డుకునేందుకు ఇది దోహదపడుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

క్లాజ్ 5 కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలు ఇవ్వాలనే అధికారం ఇస్తుందన్నారు. 1856 నాటి పాత చట్టాన్ని రద్దు చేసి, కొత్త అవసరాలకు తగ్గట్టుగా ఇది రూపొందించబడిందన్నారు.

మన దేశం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1.2 బిలియన్ టన్నుల సరుకులు మన ఓడరేవుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేయడం జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇది మన దేశ వాణిజ్య రంగంలో ఒక గొప్ప మైలురాయిగా చెప్పుకోవచ్చన్నారు. తెలంగాణ 2023-24ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేసిందని, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర నగరాలలో నెలకొన్న మధ్య, చిన్న తరహా పరిశ్రమలలో ఉత్పత్తైన సరుకులు విదేశీ మార్కెట్‌లకు చేరేందుకు సముద్ర మార్గాన్ని ఉపయోగిస్తున్నట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లుతో ఫార్మా కంపెనీలు మాత్రమే కాదు, చిన్న పరిశ్రమలకు, డాక్యుమెంట్ల క్లారిటీ, హక్కుల స్పష్టత వల్ల ఎంతో ఉపయోగం జరుగుతుందని తెలిపారు.

విశాఖపట్నం, చెన్నై పోర్టుల ద్వారా తెలంగాణ నుంచి సరుకులు త్వరగా వెళ్లేలా ఇది మరింత దోహదం చేస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇందులో ఒకటి రెండు ఆందోళనలు కూడా ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఈ-బిల్ (ఎలక్ట్రానిక్ బిల్స్ ఆఫ్ లేడింగ్) ఎక్కువగా వాడుతున్నారని, హైదరాబాద్ నగరంలో ఐటీ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉన్నందున ఈ బిల్లులో ఈ-బిల్ కు ప్రాధాన్యత ఉండాలని ఎంపీ వద్దిరాజు సూచించారు.

చిన్న ఎగుమతిదారులు ఎదురయ్యే వ్యాజ్యాలకు గాను అంతగా ఖర్చు పెట్టే పరిస్థితి ఉండదన్నారు.క్లాజ్ 4 కింద అవకతవకలు, అక్రమాలు నిరూపించాల్సిన భారాన్ని షిప్ మాస్టర్ మీద వేయడం సమస్యలకు దారి తీయవచ్చని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఈ బిల్లుపై మధ్య, చిన్న తరహా పరిశ్రమల వారికి అంతగా అవగాహనే లేదని, తెలియని చట్టం వాళ్లకు ఉపయోగం కాకపోవచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ ఎగుమతిదారులు ఎక్కువగా అమెరికా, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాలకు సరుకులు ఎగుమతి చేసేప్పుడు నాన్-నెగోషియబుల్ సీ వేబిల్స్ వాడుతారని, వాటిని ఈ బిల్లులో గుర్తించలేదని ఎంపీ వద్దిరాజు వివరించారు.

ఈ-బిల్ లకు చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలని,హైదరాబాద్ ఐటీ పార్కుల ప్రతిభను దీనికి వాడుకోవచ్చని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు. ఎఫ్టీసీసీఐ లాంటి సంస్థల ద్వారా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, చిన్న ఎగుమతిదారుల కోసం ప్రత్యేకంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని,కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరగనవసరం లేకుండా చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర సూచించారు. సీ వేబిల్స్ ను కూడా గుర్తించాలని, ఇది చాలా మంది చిన్న వ్యాపారులకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్, రీజనల్ రింగ్ రోడ్ వంటి వాటిని ఈ బిల్లుతో అనుసంధానించాలని, అప్పుడు నిజంగా మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.

ఈ బిల్లు ద్వారా మన దేశ వాణిజ్య విధానాలు ప్రపంచ ప్రమాణాలకు దగ్గరగా వెళ్తున్నాయని, తెలంగాణ వంటి ఎగుమతుల ఆధారిత రాష్ట్రానికి ఇది పెద్ద ఊపిరిలా ఉంటుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు ఈ బిల్లు మరింత బలాన్నిస్తుందని,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ట్రేడ్ డాక్యుమెంట్లపై నమ్మకం పెరుగుతున్నందున ఈ బిల్లుకు తమ పార్టీ హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నదని, తెలంగాణ అభివృద్ధికి, దేశాభివృద్ధికి ఇది ఒక గొప్ప అడుగు అవుతుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.



# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని

**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్**

**ఎమ్మెల్యేగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108,రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలను దశల వారిగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని ఎమ్మెల్యే నాయిని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరపున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సబబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమాంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## జులై 31న కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి

తొర్రూరు, జులై 21 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో అదనంగా రెండు గంటల పని పెంపుకు వ్యతిరేకంగా జూలై 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పని గంటలు పెంచి పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికే అన్నారు. ఎనిమిది గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని అమలు కావాలని దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం తలలోని ద్వంద అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల ముందు జరిగే ధర్నాలో భాగంగా జూలై 31న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కార్మిక ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేయాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరవపల్లి తొర్రూర్ ఏరియా అధ్యక్షులు శ్రీరామ్ పుల్లయ్య,తోపాటు మున్సిపల్ యూనియన్ తొర్రూర్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, మాచర్ల మురళి, ఎర్ర సురేష్ ,ధర్మారం రాజు ,నల్ల ఉప్పలయ్య ,యాకయ్య, పల్లె సోమక్క ,వేరుకుల సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాగ్బట యోగా అండ్ వాకార్స్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 21 : ఆరోగ్యమే మహా భాగ్యం అంటూ, ప్రతి వ్యక్తి జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో వాగ్బట యోగా అండ్ వాకర్స్ అసోసియేషన్ పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు పెసర నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం బొల్లికుంట క్రాస్ రోడ్డులోని ఓ రీసార్టులో వాగ్బాట యోగా సంఘం సభ్యులు కుటుంబ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. సుమారు 24 జంటలు పాల్గొన్న ఈ కుటుంబ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో చిన్నా పెద్ద అందరూ కలిసి ఆటా పాటలతో రోజంతా సందడి చేశారు. ఎన్నో రకాల ఒత్తిడుల నడుమ సాగే ఉరుకుల పరుగుల , గజి బిజీ లైఫ్ లో ఇలాంటి కార్యక్రమాలు మనసుకి ఆహ్లాదాన్ని కలిగిస్తాయని, తద్వారా మానసిక ఒత్తిడికి లో నవకుండా వుంటారని అన్నారు. అదే విధంగా ప్రస్తుత జీవిత ప్రయాణంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కోరారు. అనంతరం అటవిడుపు కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మధు, రామచందర్, మోహన్, వేణు కర్ణాకర్ నవీన్ రెడ్డి కన్నయ్య రాంబాబు, సుభాష్, గోపాల్ , శ్రీశైలం, ఖాన్ సాబ్, చిన్నా, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ఇండ్ల పంపిణీలో రాజకీయ జోక్యం తగ్గించాలి!**

**ములకలపల్లి రాములు డిమాండ్**




కోదాడ , జూలై 21(వాయిస్ టుడే ప్రతినిధి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానంలో అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి ఆ పథకాల అమల్లో చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు ఇప్పటికే ప్రజలు ప్రజా పాలన పేరుతో జరిగిన సభల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు పెట్టుకున్నారని అవి నేటికీ అమలుకు నోచుకోలేదని ఆ దరఖాస్తులు బుట్ట దాఖలుయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో పథకాల అమల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ శిక్షణా తరగతుల్లో ప్రిన్సిపాల్ గా సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఏం ముత్యాలు వ్యవహరించగా , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మట్ల వెంకటేశ్వర్రావు, అనంతగిరి సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, కోదాడ రూరల్ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వి నారాయణ, దాసరి శ్రీను, చిలుకూరు మండల కమిటీ సభ్యులు గద్దపాటి కిరణ్, సాదె కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీ సాయినగర్ కాలనీ నూతన అధ్యక్షుడి ఎన్నిక

**నూతన బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి**

వాయిస్ టుడే న్యూస్, జూలై 21 మేడిపల్లి : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ సాయి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని ఎలాంటి సమస్యలు ఉన్న మా కార్యవర్గం దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం, అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ, ట్రెజరర్ బాపురాజు, జాయింట్ సెక్రెటరీ, మనోజ్, రాజు నాయక్, జనార్దన్ రెడ్డి, సంఘటన కార్యదర్శులు, జయంతి నాయక్, నాగార్జున, మదనచారి, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.





## పెన్షనర్స్ బెనిఫిట్స్ తక్షణమే అందచేయాలి

**నగదు రహిత చికిత్స అందించాలి**

**నూతన పిఆర్సి వెంటనే ప్రకటించాలి**

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 20 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ బెనిఫిట్స్ ను తక్షణమే మంజూరు చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ వర్ధన్నపేట, శివ నగర్,మండల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాంబారి సదానందం అన్నారు. ఆదివారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వర్ధన్నపేట, శివనగర్ యూనిట్ సమావేశం సాంబారి సదానందం అధ్యక్షతన 34వ డివిజన్ వందన హైస్కూల్లో నిర్వహించారు..ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధానకార్యదర్శి నిమ్మకాయల సదానందం జిల్లాబాధ్యులు గునిగంటి సాంబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో పెన్షనర్స్ కు సంబంధించిన సమస్యలు ముఖ్యంగా నగదు రహిత చికిత్స విధానం, జూలై 2023 నుండి పిఆర్సి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డి ఏ లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ అందకపోవడం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారని వారి ఆవేదన అర్థం చేసుకొని తక్షణమే బెనిఫిట్స్ అందజేయాలని కోరారు. అనంతరం శివనగర్ మండల పెన్షనర్స్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 2025-28 సంవత్సరాలకు క్రింది కార్యవర్గం ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులు కోదురుపాక జయసేన అధ్యక్షులు మచ్చ యాకయ్య,ఉపాధ్యక్షులు పెద్దురి పెద్దయ్య, బత్తుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సాంబారి సదానందం ఆర్థిక కార్యదర్శి వేసాల జగతయ్యకార్యదర్శులు సాయిని కుమారస్వామిబేర శంకర్,అంబటి నర్సయ్య ,జె.పద్మ సలహాదార్లు వడిచెర్ల సోమదాసు గుండు కామేశ్వర్ రావు ఎన్నికైనారు. ఎన్నికల అధికారిగా మాదర్ సాహెబ్ వ్యవహరించారు. సుమారు 55 మంది ప్రభుత్వ పెన్షనర్స్ బ్లూచిప్ ప్రతినిధి పాషా పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూర్ జులై 21 (వాయిస్ టుడే) : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు..గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా, వారి కి ఒక్క రేషన్ కార్డు అంది ఇవ్వలేదని కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మేకల కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చిరెడ్డి , తాసిల్దార్ గడీల శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ నరసయ్య, తండా రవి నాయకులు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## డాక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి


వాయిస్ టుడే తొర్రూర్ జులై 21 : ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్వాల విజయ్ కుమార్ తండ్రి రిటైర్డ్ పిఈటి అల్వాల రాములు అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం చనిపోవడంతో వారి కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి మరియు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు సోమవారం పెద్ద ముప్పారం గ్రామంలో డాక్టర్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, హనుమాన్ల నరేందర్ రెడ్డి, గుర్తురు మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బోయినపల్లికి రానున్న ఎమ్మెల్యే



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 21 : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం బోయినపల్లి మండల కేంద్రానికి రానున్నట్లు మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తెలిపారు. బోయినపల్లి ధరిత్రి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ షాపును ప్రారంభించేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు మహిళా సంఘాల సభ్యురాలు గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పిడుగుపాటుకు 13 మేకలు మృతి



**బాధితులను పరామర్శించిన జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు**

**బాధిత కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం చెల్లించాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర మండల పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన దళిత కుటుంబానికి చెందిన కేసుపాక పుల్లయ్య కేసుపాక శ్రీను గత 30 సంవత్సరాలుగా మేకల కాపరులుగా జీవనం కొనసాగిస్తున్నారు.ఈ రోజున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యధావిధిగా మేకలను మేపుతుండగా వారికి కూత వేటు దూరంలో పిడుగు పడి అక్కడికక్కడే 13 మేకలు మృతి చెందాయి. వారి యొక్క జీవనాధారం మేకల పెంపకం. మేకల కాపరులుగా ఉన్నవారు తమ ప్రాణంగా పెంచుకున్నటువంటి మేకలు చనిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు గుండె పగిలేలా రోదిస్తున్నారు. వారి జీవన ఆధారమైన మేకలు చనిపోవడంతో వారి బ్రతుకు కష్టంగా మారే అవకాశం ఉంది కావున ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలు వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఐదు లక్షల నష్టపరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ బచ్చలకూర శ్రీను,ఉడుగుల శ్రీకాంత్, శివ,తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 22 జూలై 2025



## "కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం"

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 21: సోమవారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ ఉమాయిన్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ జి. సీత రామరాజు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ %ఉ% ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, డివైఎస్ఈ(సివిల్) అచ్యుతరామయ్య, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు కె. దేవదాస్, అధికారులు డి కావ్య, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.




## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

కోదాడ/నడిగూడెం బీ జూలై 21(వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షీ టీం వారు, నడిగూడెం మండల కేంద్రంలోనీ గురుకుల కళాశాల పాఠశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలు,పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. నడిగూడెం ఎస్ఐ పి అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్, అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,లి %యూవీ% కార్డ్ వివరాలు, OTP వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఎస్సై తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను DPలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ వాణీ, కోదాడ షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, పోలీస్ సిబ్బంది నరేష్, కళ్యాణ్,గోపి,పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, విద్యార్థినిలు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

**నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**తిర్మన్‌పల్లి గ్రామంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



ఇందల్వాయి, జూలై 21: తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 40 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. ఇందలవాయి మండలం తీర్మాన్ పల్లి గ్రామంలోని గౌడ సంఘంలో సోమవారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 14న సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డును పంపిణీ ప్రారంభించారని, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు కావలసిన ప్రతి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తుంది. మన జిల్లాలో 63,500 కొత్త కార్డులు, రూరల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు 16,116 కార్డులు, ఇందాల్వాయి మండలంలో 3,030 రేషన్ కార్డులు,తిర్మన్ పల్లి గ్రామంలోనే 20092 నూతన రేషన్ కార్డు మంజూరు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్క హామీ నెరవేరుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు భరోసా రైతు, రుణమాఫీ, ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ పథకాలు అమలు అమలు చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం అని అన్నారు. మీసేవ సెంటర్ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే లైసెన్స్ రద్దు చేస్తాం.

కొందరు దళారులు మీసేవ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయంలో ప్రజల నుండి లంచాలు తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అక్రమాలకు పాల్పడితే మీ సేవ లైసెన్స్ రద్దు చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఎన్నో అక్రమాలకు పాల్పడిందని అవన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు.

### కెసిఆర్ కుటుంబం జైలుకు

మాజీ సీఎం కేసీఆర్ తో సహా వారి కుటుంబ సభ్యులు కేటీఆర్, హరీష్ రావు, త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేసిన ప్రతి ఒక్క పనిలో అక్రమాలు బయట పడుతున్నాయని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర కుమార్, డీఎస్ఓ భరత్, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, తాసిల్దార్ వెంకట్రావు పి సిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ ఐ సి టి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కిషన్,ఉమ్మాజీ నరేష్, సంతోష్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో సమీకృత భవనాల కోసం భూమిని పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఇందల్వాయి మండల కేంద్రంలో హైవే కి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే వద్ద ఉండాలని సమీకృత సముదాయం కోసం భూమిని పరిశీలించడం జరిగింది. రెవెన్యూ అధికారులు ఆర్డీవో తహసిల్దార్ లు భూపతి రెడ్డికి మ్యాప్ ద్వారా స్థలాన్ని వివరించారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం అందించండి

**ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం**

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) జూలై 21: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్ విజయలక్ష్మి నగర్ లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 15 ఆటోలు,52 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు.అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత భావితరాలకు జీవనాధారం

**ఎస్. వి. సూర్యనారాయణ**

ఖమ్మం ఏప్రిల్ 21 ( వాయిస్ టుడే): ప్రకృతి పరిరక్షణకు మొక్కలు నాటడం అందరి బాధ్యత పర్యావరణ పరిరక్షణతోనే ప్రకృతికి రక్షణ కలుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అందరి సామాజిక బాధ్యత అని సీనియర్ జర్నలిస్ట్ యస్వి. సూర్యనారాయణ అన్నారు. ఇల్లందులో రాజ్ ప్రింటర్స్లో సోమవారం వనమహోత్సవంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిన ఆవశ్యకతను వివరించారు. మానవ మనుగడకు స్వచ్ఛమైన ప్రకృతి అవసరమని, పరిసరాల వాతావరణం కలుషితం కాకుండా చూడటం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించగలుగుతామని ఆయన స్పష్టం చేసారు. పచ్చని చెట్లను ప్రగతికి మెట్లుగా వర్ణిస్తూ చెట్లు మానవాళికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తాయని అన్నారు. గృహములు పరిసరాలలోను, ఖాళీ ప్రదేశాలలోను ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన సూచించారు. మొక్కలు నాటడంతో బాధ్యత పూర్తి కాదని, ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసి వాటిని సంరక్షించాలని కోరారు. గృహములకు మొక్కలు ఎంతో శోభనిస్తాయని, మొక్కలను పెంచటం ఎంతో ఆనందాన్నిస్తుందని అన్నారు. పాఠశాలల్లోను, కళాశాలల్లోను విద్యార్థులకు "వన మహోత్సవం" అనే అంశంపై వక్తృత్వ పోటీలను, వ్యాసరచన పోటీలను నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనను పెంపొందించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్ ప్రింటర్స్ అధినేత సిహెచ్. వినోద్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్రను పోషిస్తాయని అన్నారు. "వృక్షో రక్షతి రక్షితః". వృక్షాలను మనం రక్షిస్తే వృక్షాలు మనలను రక్షిస్తాయని ఆయన స్పష్టం చేసారు. వృక్షాలకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానం ఒక శాస్త్రంగా వృక్షశాస్త్రం(బోటనీ) రూపంలో ప్రకాశిస్తున్నదని, దానినిబట్టి వృక్షములకు గల ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చునని అన్నారు. అశోక చక్రవర్తి రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటించినట్లు చిన్నప్పుడు పాఠ్యపుస్తకాలలో చదువుకున్నామని గుర్తుచేస్తూ ప్రజల శ్రేయస్సును కాంక్షించి పూర్వకాలంలో రాజులు, చక్రవర్తులు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతి వ్యక్తి మొక్కలు నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లం వీరన్న, ఇందల్ కుమార్, రాకేష్ కుమార్, గాజుల సునీల్ కుమార్ పాల్గొన్నారు. మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం ముగిసింది.

# అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

ఖమ్మం, ఏప్రిల్ 21 ( వాయిస్ టుడే ): రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్టంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు.

కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా



ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్టంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.



## విలాసాగర్‌లో మున్నూరు కాపు సంఘ ఆషాడ మాస బోనాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 21: బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పుర వీధుల గుండా ఆషాడ మాస బోనాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. కొలిచే భక్తులకు కొంగుబంగారంగా నిలిచే పోచమ్మ తల్లికి ప్రధాన వీధుల గుండా సంఘ సభ్యుల ఇళ్ల నుండి మున్నూరు కాపు కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం మహిళలు నెత్తిన బోనాలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ బోయినపల్లి మండల మున్నూరు కాపు యువజన సంఘ అధ్యక్షుడు మారం ఉపేందర్, గ్రామ సంఘ అధ్యక్షులు మారం రవి కార్యదర్శి ఆకుల అంజయ్య,కోశాధికారి బండారి రాములు, కార్యదర్శులు గొంటి రమేష్ సల్ల లక్ష్మీ నారాయణ, గ్రామ యూత్ అధ్యక్షులు సల్ల కిరణ్,కోశాధికారి ఆకుల స్వదేశ్ కార్యవర్గం నాయకులు పాల్గొన్నారు.